

రేపు గుబులు

యర్రంశెట్టి సాయి

రమణారావ్ కళ్లు తెరిచాడు. చుట్టూ తెల్లని గోడలూ-నిశ్శబ్దంగా, నెమ్మదిగా తిరుగుతోన్న సీలింగు ఫానూ-దూరంగా విన బడుతోన్న మూలుగూ-

ఇంతకూ తనెక్కడున్నాడు? పక్కమీద మంచి ఒక్క ఉదుటున లేవబోయాడతను.

"ప్లీజ్! లేవకండి!" మృదువుగా బుజాలు పట్టుకొని అడ్డగిస్తూ అంది నర్స్.

రమణారావ్ తెల్లబోయాడు. ఏమిటి? తను హాస్పిటల్లో ఉన్నాడా? ఎందుకు? పడుకోకుండానే ఓ చేతిమీద ఆనుకొని తననితనే పరీక్షగా చూసుకున్నాడు. కొంచెం కదలగానే కుడికాలిలో నొప్పి విద్యుత్‌లా వొళ్లంతా అల్లుకుపోయింది.

"అబ్బా!..." బాధగ వెనక్కి వాలి పోయాడతను. కుడికాలికి తొడదగ్గర్నుంచీ, పాదంవరకు తెల్లగా బాండేజ్ కనిపించింది.

చటుక్కున అతనికి గుర్తుకొచ్చింది.

అవును! జీప్ ప్రమాదం! డ్రైవర్ ముత్యాలు హటాత్తుగా జీప్‌కి అడ్డం వచ్చిన ఓ కుర్రాడిని రక్షించడానికి, జీప్‌ని హటాత్తుగా పక్కకు తిప్పడం- ఆటువేపు నుంచి వేగంగా వస్తోన్న లారీని ఢీకొనడం- అంతే! అంతవరకే తనకు గుర్తుంది. అంటే తనకూ గాయాలు తగిలాయన్నమాట! ఈకాలు ఒక్క దానికేనా? ఇంకెక్కడన్నా తగిలాయా? చేతులో తల తడుముకొన్నాడు రమణారావ్. తలకుకూడా మెత్తగా బాండేజ్ తగిలింది.

అంటే- జరిగింది చాలా పెద్ద ప్రమాదమే! మరి ఈ విషయం తన భార్యా బిడ్డలకు తెల్సిందా?

నెమ్మదిగా తల పక్కకు తిప్పి చూశాడు రమణారావ్. ఆగదిలో మరొక్క బెడ్ మాత్రమే ఉంది. బహుశా స్పెషల్‌రూమ్ అయుండాలి ఆబెడ్‌మీద మరో మనిషి అతని కాళ్లకూ చేతులకూ, తలకూ కూడా కట్లు వున్నాయి. హటాత్తుగా తల పగిలిపోతున్నట్లు నొప్పిపుట్టసాగింది.

"అబ్బా!..." బాధగా మూలిగాడతను

నర్స్‌వచ్చి అతనికో ఇంజక్షన్ ఇచ్చింది.

"సిస్టర్!" నెమ్మదిగా పిలిచాడు.

"యస్..."

"నేనిక్కడ— ఇలా ఉన్న విషయం మావాళ్ళకెవరికైనా తెలిసిందా?"

"తెలిసేవుంటుందీపాటికి. మీకంపెనీ మేనేజరు గారెవరో వచ్చివెళ్లారిందాక! ఆయన మీఇంటికి కబురుచేయాలని ఎవరితోనో అంటూంటే విన్నాను..."

"బహుశా మేనేజర్ శ్రీమంత్ వచ్చి వుంటాడు" అనుకున్నాడు రమణారావ్.

మరి జీప్‌డ్రైవర్ ముత్యాలు ఎలా వున్నాడో? తనకు తగిలిన గాయాలు ఎలాంటివో? ప్రమాదకరమైనవి కాదుగదా? తన ప్రాణానికేం అపాయం లేదుకదా—

"సిస్టర్..."

"చెప్పండి..." పక్కనున్న పేషెంట్‌కి కూడా ఇంజక్షనిస్తూ రమణారావ్ వేపు చూసిందామె.

"నాకు తగిలిన గాయాలు బాగా ప్రమాదకరమైనవా?"

చిన్నగా నవ్విందామె.

"మీరు చాలా అదృష్టవంతులు! కాలికి మాత్రమే రెండుమూడు ఫ్రాక్చర్స్ అయినయ్..."

"మైగాడ్..." భయంగా అనుకున్నాడతను. మరి తనిక నడవగలడా? లేక జీవితాంతం కుంటుతూ వుండాల్సిందేనా?

ఈవార్త విని ఇంటిదగ్గర అందరూ ఎంత ఖంగారుపడిపోతారో! పెద్దాడు, పెద్దకోడలు తనంటే ఎంత ప్రేమగా ఉంటారో తనకు తెలుసు. పరాయింటి పిల్లయినా తనను స్వంత తండ్రిలా చూసుకుంటుందామె.

చిన్నకొడుకు — చిన్నకోడలు సరేసరి — తననడగందే ఏపనీ చెయ్యరు. ఆపిల్ల తమ ఇంటికొచ్చి సంవత్సరం కూడా అవలేదు. కానీ పదేళ్ల నుంచీ ఉన్నట్లుగా తమలో కలసి పోయింది.

తన భార్య రాజ్యం కళ్లముందు కనిపించింది రమణారావ్‌కి. ఇరవైఏళ్ల నుంచీ సంసారంలోని కష్టసుఖాలు పంచుకుంటూ— ఎలాంటి పరిస్థితులు చుట్టిముట్టినా పెదాల మీద చిరునవ్వు చెరగనీయకుండా ఈ నాడు తన కుటుంబాన్ని ఇంతటి ఉన్నతస్థితికి తీసుకొచ్చింది. అంతటి అనుకూలవతి అయిన భార్య దొరకడానికి తనెంత అదృష్టవంతుడయి ఉండాలి? తనకు కొంచెం అస్వస్థతగా ఉన్నా చాలు, గజగజ వణికిపోతుంది. ఇరవైనాలుగ్గంటలూ తననే కనిపెట్టుకొని కూర్చుంటుంది. ఎంతోమంది దేవుళ్లకు మొక్కుతుంది. తనకు చాల ప్రమాదం జరిగిందని తెలుస్తే వెంటనే స్పృహతప్పిపో

తప్పనచ్చు. భయపడిపోయాడు రమణారావ్. గది కర్టెన్ తొలగించుకొని నర్సు హడావుడిగా లోపలికొచ్చింది. ఆమె వెనుకే రాజ్యం. తన ఇద్దరు కొడుకులూ కోడళ్లూ కూడా వచ్చేశారు. అందరి మొఖాల్లోనూ ఆందోళన, దుఃఖం, భయం అన్నీ కలగలపుగా అలుముకొన్నాయ్.

రాజ్యాన్ని చూసి ఆమెకు ధైర్యం కలుగజేయటానికి ఉత్సాహంగా నవ్వాడు రమణారావ్. అతికష్టంమిద దుఃఖం ఆపుకొంటోందామె.

"మరేంఫరవాలేదుట! చాలా అదృష్టవంతుడినని అంటోంది నర్సు ..." చిన్నగా మాట్లాడడతను ఆమె దగ్గరగా వచ్చాక.

కొడుకులిద్దరూ డాక్టర్ దగ్గరకెళ్లి మాట్లాడి తగిలిన గాయల గురించి కుణ్ణంగా తెలుసుకొచ్చారు పాలిపోయిన ముఖాల్తో తిరిగివచ్చిన వాళ్లను చూడగానే గ్రహించుకొన్నాడు రమణారావ్. బహుశా డాక్టర్

రేసుగుర్రం

ఏదో 'చెడువార్త' చెప్పాడేమో!

"మేం భయపడ్డంత ఇదేంలేదుట ... మరేంఫరవాలేదని అంటున్నాడు డాక్టర్" తండ్రికి ఆందోళన తగ్గించడాని కన్నట్లు మాట్లాడాడు పెద్దకొడుకు.

మరికొన్ని గంటల తరవాత వాళ్ళ ఆదుర్దాకి కారణం తెలుసుకొన్నాడు రమణారావ్. బాండేజ్ కట్టబడివున్న తన కాలికి పాదం లేదు. ఆపరేషన్‌చేసి తీసివేశారది. తాను శాశ్వతంగా కుంటివాడయాడు.

రాజ్యం కాలివంకచూసి వెక్కివెక్కి ఏడుస్తోంది నిశ్శబ్దంగా. కోడళ్లుకూడా ముఖానికి చేతులడ్డం ఉంచుకొని విలపించసాగారు. వాళ్లందర్నీ చూస్తుంటే రమణారావ్‌కికూడా దుఃఖం ఆగలేదు. తనూ ఏడ్చేయసాగాడు.

నాలుగు రోజుల తరువాత శ్రీమంత్ వచ్చాడు పరామర్శించడానికి. అతనితోపాటు కంపెనీ రీజినల్ మేనేజర్ కూడా వచ్చాడు.

"మీకు ఏదయినా, మరో ఉద్యోగం చూపాల్సిందని హెడ్డాఫీస్‌కి రాశాను..." అన్నాడు రీజనల్ మేనేజర్.

రమణారావ్ మొఖం పాలిపోయింది. అంటే తననీ ఉద్యోగంనుంచీ తీసివేశారా? ఎందుకని?

గుర్తుకొచ్చిందతనికి అవును! తనుకుంటివాడిప్పుడు! తను చేసే ఉద్యోగానికి కుంటివాడు పనికిరాడు! తిరగాలి! నెలకి యిరవై రోజులు కాంపులు తిరుగుతూనే ఉండాలి! అందుకని ఆ ఉద్యోగం నుంచి తీసివేయాలనుకొన్నారేమో! పోనీ! ఏదో టేబుల్ వర్క్ ఇస్తే కదలకుండా కూర్చుని ఉద్యోగం చేసుకోవచ్చు!

అతను వెళ్లిపోయాక శ్రీమంత్ దగ్గరగా కుర్చీ జరుపుకుని కూర్చున్నాడు.

"నామూలాన నీకో అన్యాయం జరిగింది రమణారావ్!..." తలవంచుకొని బాధగా అన్నాడు.

"ఏమిటది ?" తెల్లబోతూ అడిగాడు రమణారావ్.

"ఆరోజు—నన్ను మాబంధువులింటి దగ్గర డ్రాప్ చేసి వెళ్తోంటే మీ జీప్‌కి ప్రమాదం జరిగింది. అందుకని — ఇది కేవలం నువ్ నాకోసం అనధికారంగా జీప్‌ను మా వాళ్లింటికి తీసుకుపోవడం జరిగిందని హెడ్డాఫీస్‌కు తెలిసిపోయింది. అదీగాక టూర్ చేసే పరిస్థితిలో కూడా నువ్వు ప్రస్తుతం లేవు. అంచేత నిన్ను ఉద్యోగంలోనుంచి బర్తరఫ్ చేశారు..."

నివ్వెఅపోయాడు రమణారావ్! అదేమిటి? ఇంత త్వరగానా? తనింకా హాస్పిటల్ నుంచయినా బయట పడలేదు! బహుశా ఇదంతా జీప్‌లో శ్రీమంత్ బంధువులింటివేపు వెళ్లడం మూలాన జరిగి ఉంటుంది. ఇలాంటి విషయాల్లో కంపెనీ చాలా స్ట్రిక్ట్‌గా ఉంటుంది. తనకు తెలుసా విషయం! కానీ శ్రీమంత్ కోరిక కాదనలేక అందుకు వప్పుకొన్నాడు. దాని మూలాన జరిగింది ...

"అయినా ఫరవాలేదు! నేను జరిగిందంతా రీజినల్ మానేజరుగారికి చెప్పేశాను. ఆయన ఎట్లాగన్నా నిన్ను ఏదొక ఉద్యోగంలో ఉంచే ప్రయత్నం చేస్తున్నారు..."

మరికాసేపు మాట్లాడి అతను కూడా వెళ్లిపోయాడు.

రమణారావ్ ఆలోచనలన్నీ ఉద్యోగం గురించే! ఇప్పుడు ఉద్యోగం పోయింది. అంటే నెలకు తొమ్మిదివందల రాబడి పోయిందన్నమాట! ఆ జీతం తన కుటుంబాన్నంతటిని పోషిస్తోంది. కొడుకులకూ, కోడళ్లకూ బట్టలు — మనవలకు ఆటవస్తువులూ—అలాంటివన్నీ కూడా అందులోనుంచే ఇప్పుడది కాస్తాపోలే.

"పోతేపోనీ నాన్నా వెధవుద్యోగం! నేనూ తమ్ముడూ సంపాదిస్తూనే ఉన్నాంగా! ..." మీ కింక ఉద్యోగం చేయాల్సిన అవసరం ఏమిటి?" అన్నాడు పెద్దకొడుకు.

మరికొన్ని రోజులకు హాస్పిటల్ నుండి డిశ్చార్జ్‌అయి ఇల్లు చేరుకొన్నాడు రమణారావ్.

చేతిక్రఅ సహాయంతో ఇంట్లోకిగెంతుతూ నడుస్తూంటే ఆయన కళ్లవెంబడ నీళ్లు తిరిగినయ్. సాధారణంగా తనెక్కడికి కాంప్ వెళ్లినా, వచ్చేముందు ఫోన్ చేసి ఇంటి కొస్తూండేవాడు. తనకోసం, రాజ్యం, కోడళ్లు పెద్దాడి పిల్లలు—ఎంతో సంతోషంగా ఎదురుచూస్తూండేవాళ్లు. ఇక ముందు ఆ ఆనందం తనకూ. వాళ్లకూ కూడా కరువవుతుంది కాబోలు.

గదిలోకి అడుగు పెడుతూండగానేపిల్లలు సంతోషంగా వచ్చి ఆయనను చుట్టేశారు.

"తాతయ్యా! ఈ క్రఅలెందుకు?..." చిన్నాడు అడిగాడు.

"కాళ్లు నొప్పిగా ఉన్నయ్యమ్మా! అందుకని... వీటిని పట్టుకొని నడుస్తున్నాను..."

మంచంమీద కూర్చుని క్రఅలు దూరంగా ఉంచాడతను.

మరికొన్ని రోజులు గడిచినయ్. ఆయనకు ఎలాంటి ఉద్యోగమూ ఇవ్వడానికి కంపెనీ అంగీకరించలేదు. దాంతో మానసికంగా బాధపడిపోసాగారాయన. దేముడు ఈ వయసులోనే తనని మూల కూర్చోబెట్టేసేడే? కాలు లేకపోవటం పెద్దగా బాధ కలిగించలేదాయనకి. కొద్ది రోజుల్లోనే క్రఅలతో నడవడం బాగా అలవాటయిపోయింది. మొదట్లో భుజాలు కొంచెం నొప్పిపుట్టేవిగాని, రాన్రాను అది కూడా తగ్గిపోయింది అదీగాక అనుక్షణం రాజ్యంతనని కనిపెట్టుకొనే ఉంటుంది. ఎంత వారించినావినదు. ఎప్పుడూ అనుకొంటూ ఉంటుంది "భగవంతుడుకి ఈమాత్రమయినా నామీద కనికరముంది. అందుకే ఆయన ప్రాణానికేం ముప్పు వాటిల్లలేదు..."

రాన్రాను ఇంటి వాతావరణంలో మార్పు స్పష్టంగా కనిపించసాగింది రమణారావ్‌కి. కొడుకులు—కోడళ్లు తన విషయం అదివరలా పట్టించుకోవడంలేదు. చాలా విషయాలు తనకు తెలీకుండానె జరిగిపోతున్నాయ్. అదివరకు ఇంట్లో ఏం జరిగినా తన అనుమతి లేనిదే జరిగేదికాదు. దగ్గరుండి భోజనం వడ్డించే కోడళ్లు - అసలిప్పుడు భోజనం దగ్గరే కనబడటం లేదు.

కొడుకులు సరేసరి — తనతో అదికరలా మాట్లాడడమేలేదు. చిన్నకోడలికి కూడా కూతురు పుట్టడంతో ఇంట్లో కలతలు మొదలయినయ్ ప్రతి విషయానికి నాదీ నీదీ అన్న భావం మొదలయింది. రోజు రోజుకి మనస్పర్థలు పెరిగిపోవడం చూసేసరికి రమణారావ్‌కి ఆదుర్దా పెరిగిపోసాగింది. చివరకు ఆ రోజు కూడా రానేవచ్చింది. ఆఇంట్లోనే వేరు వేరుగా వంటగదులు తయారయినయ్

రమణారావ్‌కి నవ్వొచ్చింది.

తను తొమ్మిదివందలు సంపాదించి అంతా ఇంట్లోఖర్చుకే వినియోగించేవాడు. అప్పుడు— తనని విళ్లిద్దరూ కలిసి ఎంతో గౌరవంగా చూసేవాళ్ళు. తను చెప్పింది వేదవాక్కుగా భావించేవాళ్లు. ఇప్పుడేమో తను సంపాదించటం చేతకాని వాడయేసరికి తనని మూలకు విసిరేసి—వాళ్లల్లోవాళ్లు తగూలాడుకొంటున్నారు. ఎవరి డబ్బు వాళ్లకంత ప్రీతి కాబోలు —

ఓరోజు పెద్దకొడుకు వచ్చి రమణారావ్ దగ్గర నుంచున్నాడు

"నీతో మాట్లాడాలి నాన్నా..." అన్నాడు నెమ్మదిగా.



దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

శస్త్రప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారాకూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, ఫోన్: 551, మార్వాడీగుడివద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17

రేడియో తెలుగులో
రిపేరింగ్ నేర్చుకోండి

ట్రాన్సిష్టర్ A.C.&A.C/D.C.

సమస్త రేడియోల థీరీ, ఎస్సెంబ్లింగ్, రిపేరింగ్ ఎవరైనను పూర్తిగా నేర్చుకొనుటకు కోర్సుగాగల తెలుగుపుస్తకాలు తృతీయ ముద్రణలో అనేక బొమ్మలు, చేర్పులతో గలవు. వెల రు. 26/— V.P.P. కోరువారు రు. 5/— M.O. చేయండి.

సుభాష్‌రేడియోహౌస్,
నకిరేకల్, నల్లగొండజిల్లా, ఎ.పి.



OBM—4493A TEL

రేసుగుర్రం

"ఏమిటది ?"

"నాకు ఇక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ అయింది. ఎల్లుండి వైజాగ్ వెళ్ళిపోవాలి! తమ్ముడూ, నేనూ ఆలోచించి ఓ నిర్ణయాని కొచ్చాము. అమ్మా — నువ్వూ — మీ ఇద్దరిలో ఒకరు నాదగ్గర మరొకరు తమ్ముడి దగ్గర ఉంటే బావుంటుంది!" గుండెలు పిండేసి నట్లయింది రమణారావ్‌కి. ఆఖరికి తనూ, రాజ్యంకూడా ఈవయసులో ఒకరి కొకరు తోడులేకుండా దూరం దూరంగా బ్రతకాలా? వాళ్ళు తమ భార్యలతో కలిసి ఉండాలని అనుకొంటున్నట్లే తనూ తనభార్యతో కలిసి గడపాలని అనుకోడా ?

పైగా ఇలాంటి నిస్సహాయ స్థితిలో ఉన్న ప్పుడు — భార్య అవసరం తన కెంతేనా ఉంటుంది.

కానీ ఆ విషయం వాళ్ళకు తెలియజేయ టం ఎలా ?

తామిప్పుడు పూర్తిగా వాళ్ళమీద ఆధార పడి ఉన్నారు, వాళ్ళేంచెబితే అది విని తలూ పాల్సిందే.

" ఏమంటారు ? " అడిగాడు పెద్ద కొడుకు.

"మీ ఇష్టం వచ్చినట్లు చేయండ్రా! మీరేంచేసినా నాకు సమ్మతమే!"

అతను వెళ్ళిపోయాడు.

తమ సంభాషణ వింటూన్న రాజ్యం లోలోపలే కుళ్ళి కుళ్ళి ఏడుస్తోంది. ఆమెను చూస్తూంటే రమణారావ్‌కీ దుఃఖం ఆగలేదు.

"ఊరుకోవే పిచ్చిదానా! దేముడు కావా లనే మనకి అన్యాయం చేశాడు. ఇంక ఎవరితో మొరపెట్టుకొందాం..."

"నేను మిమ్మల్నివిడిచి ఉండలేనండీ ... ఇంతవరకూ ఎప్పుడూ ఉండలేదు ... " ఏడుస్తూనే అందామె.

"రమణారావేమీ మాట్లాడలేకపోయాడు. హృదయం బరువెక్కిపోయింది. ఆ రాత్రికి సామాన్లన్నీ లారీలో వేశేశారు.

"మీరు ఇక్కడే ఉండండి నాన్న! అమ్మని నేను తీసుకెళ్తున్నాను..." అన్నాడు పెద్దకొడుకు.

అది కొంతవరకూ నయమనిపించింది రమణారావ్‌కి. ఈ ఇల్లంటే తన కిష్టం! తన చేతుల్తో కట్టించాడు దీన్ని! చనిపో యేంతవరకూ ఈ ఇంట్లోనే గడిపేయాలని అనుకొన్నాడు.

మర్నాడు ప్రయాణానికి సన్నాహాలు మొదలయినయ్. రాజ్యం ఉదయం నుంచీ తన దగ్గర కూర్చుని ఏడుస్తోనేఉంది. ఆమెను ఎలా ఓదార్చాలో తెలీటంలేదు రమణారావ్‌కి. పై పెచ్చు ఉండుండి తనకి కూడా దుఃఖం ముంచుకొస్తోంది. నిజంగా ఈ ఎడబాటు కంటె చావు మంచిదేమో అనిపిస్తోంది.'

వాళ్ళు వెళ్ళిపోయారు.

కొన్ని రోజులు పిచ్చెక్కినట్లయిపోయింది లతనికి. ఇల్లంతా బావురుమంటూ — అను క్షణం రాజ్యం గుర్తుకొస్తూ — చిత్రవధ అనుభవించాడతను.

ఆరునెలలు గడిచిపోయినయ్. శారీరకంగా మానసికంగా బాగా కృంగిపోయాడు రమణ రావ్! కొడుకు ఇంట్లో ఉంటూన్నట్లు అని పించటంలేదు. ఓ జైల్లో ఉంటున్నట్లుంది.

రోజూ సాయంత్రం కర్రలతోనే గెంతుతూ మెయిన్‌రోడ్ వరకూ వెళ్ళి అక్కడ కాసేపు పార్కులో కూర్చొని ఇంటికి రావడం! అదొ క్కటే తనకి ఆనందం కలిగించే విషయం! పార్కులో కూర్చున్న కొద్దిసేపూ అన్ని విష యాలూ మర్చిపోగలుగుతున్నాడు. చుట్టూ పిల్లల ఆటలు. కేకలు- నవ్వులు - తనని తాను మర్చిపోయేట్లు చేస్తున్నాయ్!

రాన్రాను కోడలు విసుక్కోవడం ఎక్కు వయింది.

"వాళ్ళు చక్కగా పనిచేయించుకోడానికి ఆ ముసలమ్మను పట్టుకుపోయారు. ఈ మగ మనిషికి ఆ మాత్రం తెలివిలేదు. అవిటి మనిషిని ఇంట్లో ఉంచుకోటానికి వప్పు కొన్నారు. చేసేది నేనా? తనా? తనకేం హాయిగా ఆఫీసులో కూర్చుని రాత్రికి కొంపకు చేరుకొంటారు. నావల్లకాదు అడ్డమైన వాళ్ళకీ చాకిరీ చేయడం—"

అలాంటి మాటలు— తనని కించపరచే చేష్టలూ కూడా సహించటం నేర్చు కొన్నాడు రమణారావ్. కాని మనశ్శాంతి పూర్తిగా కరువయిపోయింది.

ఆ రోజు సాయంత్రం నెమ్మదిగా పార్కు వైపు బయలుదేరాడాయన.

మెయిన్‌రోడ్డుమీద రద్దీ ఎక్కువగావుంది. జాగ్రత్తగా అటూ ఇటూ చూస్తూ కర్ర లతో రోడ్డు దాటసాగాడాయన.

ఓ కారు అతని దగ్గరగా వచ్చి సడెన్ బ్రేకులతో ఆగిపోయింది.

కార్లోంచి జగన్ దిగాడు.

అతన్ని చూసి ఆశ్చర్యపోయాడు రమణారావ్.

"ఓరి! నువ్వట్రా ఎవరా — నాదగ్గర కారాపుతున్నాడూ అని చూస్తున్నా?..." అన్నాడు నవ్వుతూ.

"నేనేరాబాబూ! అంతదూరంనుంచే నిన్ను గమనించాను! ఈ క్రచ్చలూ — అవీ చూసి నువ్వుకాదేమో అన్న అనుమానం కూడా వచ్చింది. ఏమిటీ అవతారం? కాలికేమయింది? — పద కార్లో కూర్చో! అలా ఆబిడ్స్ వరకూ పోయొద్దాం!" కార్లో కూర్చున్నాడు రమణారావ్. కారు ఆబిడ్స్ వేపు బయల్దేరింది.

పదినిమషాల్లో ఇద్దరూ అన్నపూర్ణా హోటల్లో ఓ ఎయిర్‌కండిషన్డ్ రూమ్‌లో కూర్చున్నారు.

"ఊ! ఇప్పుడు చెప్పరా! ఏమిటీగొడవ? కాలు ఎలా విరిగింది—"

జరిగిందంతా చెప్పాడు రమణారావ్.

"రాస్కెల్! కాలువిరిగింది — ఉద్యోగం పోయింది — అంత మాత్రానికి అలా క్రుంగిపోవాలా? ఇంత చిన్న విషయాలకి అలా భయపడిపోతే ఎలాగురా? జీవితమంతా ముగిసిపోయినట్లే మాట్లాడుతున్నావ్? చూడు మనిషివి ఎలా తయారయ్యావో! నీకు నలభై ఆరేళ్లంటే ఎవరన్నా ఏమంటారో తెలుసా? కనీసం యాభై అయిదన్నా ఉంటాయంటారు. అలాఉన్నావ్ నువ్వు! మనిద్దరిదీ ఒకటే వయసుకదా! నేను చూడు ఎలా ఉన్నానో..."

ఆరాత్రి అక్కడే భోజనం చేశాడు రమణారావ్ అతని బలవంతంమీద.

'నువ్వింకా విజయవాడలోనే ఉన్నావుట్రా' అడిగాడు రమణారావ్.

"ఇంకెక్కడికి పోతాన్రా ఉద్యోగం మానేశానన్న సంగతి నీకు తెలుసుకదా! ఆపొలాలు చూసుకొంటున్నాను? అంతే! ఇక డబ్బు ఖర్చుచేయడానికిలా ఒకటి రెండు సార్లు సర్దాగా హైద్రాబాద్ వచ్చిపోతుంటాను..."

"బాగుంది ..." నవ్వాడు రమణారావ్ "నీకేంరా నాయినా! లక్షాధికారివి! డబ్బు ఖర్చుచేసే మార్గాలు వెతక్కా ఏంచేస్తావ్?"

USE ALWAYS...
Neel-Kaal inks
ఎల్లప్పుడు వాడండి...
నీల్‌కాల్ సిరాలు
IS:1221
MADE IN ALL COLOURS BY: KALA PARISHAT, GUNTUR (A.P.)

మూడు వందలు లేక నాలుగు వందలతో కుటీర పరిశ్రమ

జీవితానికి కావలసిన అత్యవసరమైన వస్తువుల ధరల పెరుగుదల మూలంగా బీద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుత వృత్తితోపాటు సహాయకారిగా మరోపని ప్రారంభం చేయనిదే జీవితాన్ని నెట్టుకురావడం కష్టం. తెలుగుభాషలో రెండు పుస్తకాలు పబ్లిషర్ ప్రచురణ చేసి మార్గం చూపారు. కుటీర పరిశ్రమలద్వారా ఏ విధంగా లాభాలు పొందునదీ వివరంగా ఇవ్వబడినది. స్త్రీలు, పిల్లలు ఈ పరిశ్రమలను తేలికగా నడపగలరు. ముడి సరుకు, మెషినరీల వివరములున్నవి. పుస్తకం పేరు "ఆధునాతన కుటీర పరిశ్రమలు" పేజీలు 640. వెల: రు. 23/-. "అన్ని చేతిపనులు" పేజీలు 464. వెల: రు. 20/- సరికొత్త కుటీర పరిశ్రమ ఇంగ్లీషు 20/— డిటర్జంట్ పౌడరుతో కలిపిన సోపు హిందీ (Hindi) 20.00 పోస్టేజి రు. 4—00

. Cottage Industry (PWT–12) P.B. 1262, Near Red Fort and SubhashMarg, Behind Recruiting office, **DELHI-6**, Phone: 262835.



SAA/AM/1907 TEL

"లేకపోతే ఏం చేయమంటావురా! ప్రభుత్వానికి సమర్పించుకోవాల్సి వస్తుంది. ప్రభుత్వానికిచ్చేబదులు– సర్దాగా రేసులమీద తగలేస్తే బావుంటుంది! మన సరదా తీరినట్లూ ఉంటుంది... ఏవంటావ్?"

రేసుగుర్రం

"అయితే ఇప్పుడు రేసులాడ్డాని కొచ్చావన్నమాట!

"అవున్రా బాబూ! రేపంతా అదేపని! అన్నట్లు నువ్వు ఇంటిదగ్గరే ఉంటావ్‌గదా! రేపు నాతో సర్దాగా రేసులకి రాకూడదూ?"

"నాకెందుకులేరా ఇవన్నీ.. ఏనాడూ వాటి జోలికి పోలేదు!"

"ఈజిట్! అలా అయితే తప్పకుండా



సిగ్నల్ ఫ్లూరైడ్ మాత్రమే దంతక్షయం, నోటిదుర్వాసన అరికట్టుతుందని నిరూపిస్తుంది.

దంత పరిశుభ్రతకు అపూర్వమూలపదార్థము కలది

సిగ్నల్‌లోని ఫ్లూరైడ్ దంతక్షయం అరికట్టగలదు.

దంతవైద్యులు కింకెల్, స్టోల్టె జర్మనీలో 400 బాలల మీద పరీక్షలు జరిపారు: వాటివల్ల సిగ్నల్ ఫ్లూరైడ్ 33% దంతక్షయం తగ్గించినదని నిరూపించబడినది (ఆధారము DAS DEUTSCHE ZAHNARZTE BLATT, 1968, 9, 445-460). నిరూపించబడ్డ సిగ్నల్‌లోని ఫ్లూరైడ్ పండ్లమీది పింగాణీ పొరతో కలిసి, దంతక్షయానికి పెద్ద కారణమైన ఆమ్ల హరింపు చర్యను మరింతగా నిరోధింపచేస్తుంది. కనుకనే సిగ్నల్ ఉపయోగించే బాలలకు పంటి పోటు అంటేమిటో తెలియక పోవటంలో ఆశ్చర్యం లేదు! మొదటి నుంచీ సిగ్నల్ ఉపయోగిస్తూ మీ కుటుంబం పండ్లు చెడిపోకుండా కాపాడుకొనండి.

సిగ్నల్‌లోని ఎస్-14 నోటి దుర్వాసన అరికట్టుతుంది.

డాక్టరు హొవార్డు ఇ లిండ్ అమెరికాలో వైద్య పరీక్షలు జరిపారు: వాటివల్ల సిగ్నల్‌లోని ఎస్-14 ఉపయోగించిన 15 నిమిషాలలో, నోటి దుర్వాసనకు కారణభూతమైన క్రిములను 95% నాశనం చేసినదని నిరూపించబడినది. 10 గంటల తర్వాత కూడా– రోజల్లా పనిచేసిన తర్వాత–నోటి దుర్వాసన 75% తగ్గివున్నదని ఆస్మోస్కోప్ సూచించినది. (ఆధారము: నార్త్ వెస్టరన్ యూనివర్సిటీ, అమెరికా, నివేదిక: 23 అక్టోబరు 1968)

సిగ్నల్‌లోని ప్రత్యేక మూలపదార్ధము పండ్లను వైద్యరీత్యా పరిశుభ్రపరుస్తుంది

ఇక సిగ్నల్‌లోని అపూర్వ అల్యూమినియం ట్రై-హైడ్రేట్ మూల పదార్థము పండ్లమీది పింగాణీ పొరకు హాని కలుగకుండా మీ పండ్లను వైద్యరీత్యా పరిశుభ్రపరుస్తుంది. (దంతవైద్యుడు పరిశుభ్రపరచినట్లే). (ఆధారము: యు.ఆర్. లెబొరేటరీస్, ఐల్‌వర్త్, యు.కె. ప్రకటించిన రీసర్చి రెవ్యూ, 7 నవంబరు 1969)

సిగ్నల్‌లో మాత్రమే ఈ ప్రత్యేక కలయిక కలదు: ఫ్లూరైడ్, ఎస్-14, దంత పరిశుభ్రతకు అపూర్వ మూల పదార్థము. ఏ ఇతర టూత్‌పేస్టు ఇంతటి గుణమియ్యదు.



సిగ్నల్ ఫ్లూరైడ్ మాత్రమే నిదర్శనం కలది– మీ దంతవైద్యుని అడగండి.

లింటాస్-SGF 63-140 TL

రావాల్సిందే ! రేసులాడకపోయినా సర్దాగా చూడాలిరా ! ఎంతత్రిల్లింగ్‌గా ఉంటుందో నీకేమయినా తెలుసా?..."

మరికాసేపు మాట్లాడిన తర్వాత కార్లో రమణారావ్‌ని అతనింటిదగ్గర వదిలాడు జగన్

'రేపు మధ్యాహ్నం పదకొండింటికల్లా వచ్చేస్తాను! రడీగాఉండు! రేస్‌కోర్స్‌కెళ్దాం'' అన్నాడతను.

"నేనెందుకులేరా! నువ్వెళ్లిరా! అంతగ్గా వాలంటే సాయంత్రం కలుసుకుందాం!"

అలా అన్నాడుగానీ, రమణారావ్‌క్కూడా జగన్‌తో తిరగాలనే ఉంది. వాడి మాటల్లో తను ఓ విధమయిన ఆనందం పొందుతున్నాడు. తనని తను మరిచిపోగలుగుతున్నాడు. చిన్ననాటి విషయాలు వాడు గుర్తు చేస్తుంటే ఒకటొకటే గుర్తువస్తున్నయ్ తనేనాడో మరిచిపోయాడవన్నీనూ

"అదేం కుదర్దు – రావాల్సిందే ! ఇంక ఉంటాను..." వెళ్లిపోయాడతను. రమణారావ్ ఇంట్లోకి నడిచాడు.

భోజనం హోటల్లో చేసివచ్చాడని తెలీగానే కోడలు విరుచుకుపడింది. "ఇక్కడేం ఎక్కువవడంలేదు ఎవరికీనూ! చాలీచాలక ఓపక్కన చస్తూంటే ఇంక వండింది పారవేయడం కూడానూ!—"

రమణారావ్ మాట్లాడకుండా కళ్లు మూసుకొని పడుకొన్నాడు.

ఉదయం పదకొండవుతూండగానే ఇంటి ముందు కారు హారన్ మోగింది.

జగన్ సరాసరి లోపలికొచ్చేశాడు.

"ఏరా! రడీయేనా ? పద మరి పోదాం!"

అతని వెనుకే కర్రతో బయటకు నడిచాడు రమణారావ్.

కారు రేసు కోర్సుకు చేరుకుంది.

ఇద్దరూ పక్క పక్కనే కూర్చున్నారు. రేసుల గురించీ గుర్రాల పేర్లు వాటి కుటుంబ పుట్టుపూర్వోత్తరాలూ ఉత్సాహంగా చెప్పకు పోతున్నాడు జగన్.

ఆశ్చర్యంగా వింటున్నాడు రమణారావ్. అతనికి మరో ప్రపంచంలో అడుగు పెట్టినట్లుంది. ఎవరు మాట్లాడినా గుర్రాల గురించే!

రేస్ ప్రారంభమయింది. గుర్రాలు పరిగెడుతున్నాయ్! అతివేగంగా శక్తికొద్దీ పరిగెడుతున్నట్లున్నాయ్! కళ్లప్పగించి చూస్తున్నాడు రమణారావ్. అవి అంత వేగంగా పరిగెట్టటం-తను కొన్ని ఇంగ్లీష్ సినిమాల్లో చూశాడు. ప్రత్యక్షంగా చూడటం ఇదే మొదటిసారి!

"అదిగో ఆ రెండో గుర్రం చూడూ! అదే నా గుర్రం! అన్నింటినీ ఎలా దాటుకెళ్లిపోతోందో చూడు! దానిమీద ఎంత కాశానో తెలుసా ? వెయ్యిరూపాయలు! కమాన్...కమాన్..." లేచి నుంచునే అరవసాగాడు జగన్. ఇంచు మించుగా అక్కడి జనమంతా కేకలు వేస్తున్నారు. మధ్యలో విజిల్స్ కూడా వినబడుతున్నాయ్.

రమణారావ్ ఉత్సాహంగా చూస్తున్నాడు

హటాత్తుగా జగన్ ఆడిన గుర్రం దబ్బున ముందుకి పడిపోయింది. జాకీ ఎగిరి పడ్డాడు కింద. బాధతో గిల గిల కొట్టుకొందా గుర్రం!

జనమంతా హోరున అరిచేశారు.

జగన్ తన తల రెండు చేతుల్తోనూ పట్టుకొని కూర్చుండిపోయాడు.

"ఆ గుర్రం పోవడం నాకు చాలా బాధగా వుందిరా! ఎన్నో రేసులు దానిమీద ఆడి గెలిచాను..."

"దానికి బాగా దెబ్బతగిలుంటంది కదూ" జాలిగా అడిగాడు రమణారావ్.

"దెబ్బ ఏమిట్రా బాబూ! నాలుగయిదు ఫ్రాక్చర్లయి వుంటయ్!..."

"అంటే అదింక రేసులకి పనికిరాదా?" ఆత్రుతగా అడిగాడు రమణారావ్.

"ఊహూ! దాని చాప్టర్ క్లోజయినట్లే"

రమణారావ్‌కి ఎందుకో గుండెల్లో కలుక్కుమంది. తన జీవితానికీ– దాని జీవితానికీ ఏదో సాపత్యం ఉన్నట్లనిపించింది.

"మరిప్పుడు దాన్నేం చేస్తారు?"

"కాల్చిపారేస్తారు..."

త్రుళ్లిపడ్డాడు రమణారావ్! "కాల్చేస్తారా"

"అవును !"

"అదేమిటి కాల్చెయ్యడం ఎందుకు?"

"లేకపోతే ఇంకెందుకది? దానిమూలాన ఏం ఉపయోగ ముంటుందని?"

"ఉపయోగం లేనంతమాత్రాన అలా చంపేస్తారా?"

"అవ్వనా! బ్రతికుంటే తిండి దండగ కాదూ?"

రమణారావ్ మనసంతా వికలమయిపోయింది. లేవడానికి పయత్నించి మళ్ళీ పడిపోయిందా గుర్రం. ఎంత బాధగ ఉందో దానికి! జగన్ చెప్పిందికూడా నిజమే! ఆ గుర్రం బ్రతికుండటం కంటె చావడమే మంచిది! ఎవ్వరూ చూడక- తినడానికి మేత దొరక్క- అందరూ తరిమికొట్టే – ఆ బాధలతో చావడం కంటె- దాన్ని బలవంతంగా చంపడమే మంచిది బాగున్నాళ్లూ – రేసుల్లో పరిగెత్తినన్నాళ్లూ-దానిని ఓదేవతలా పూజించి – పోషించి –దెబ్బతిన్నప్పుడు చీదరించుకొని తరిమికొట్టే–మనుషుల్లో బ్రతకడంకన్న ఖచ్చితంగా చావేమంచిది.

సాయంత్రానికి కార్లో ఇంటిదగ్గర చేర్చి వెళ్లిపోయాడు జగన్.

రమణారావ్‌కి ఆరాత్రంతా నిద్రపట్టలేదు. అతనికి స్పష్టంగా తెలుస్తోంది. తనో రేసుగుర్రం! సంపాదించినన్నాళ్లూ తనను అందరూ పూజించారు.

ఇప్పుడు తను కుంటిగుర్రం అయాడు.

అందుచేత తనూ బలవంతంగా చంపబడాలి!

ఉదయం రమణారావ్ లేవలేదు. ఆ ఇంట్లోంచి ఏడుపులు వినిపించినయ్.

నమ్మూ నమ్మకపో!

★ స్పెయిన్‌కు చెందిన (1801–1871) "సెన్యోరా సాచినా ట్యోరి జోన్" అనే స్త్రీ అద్దంముందు పుస్తకాన్ని వుంచి చదవగలిగేదిట! ఆమె ఎడమ చేతితో వ్రాసేది. కుడిచేతితో వెనక్కి మామూలుగా వ్రాసేది.

★ ఫ్రెంచి దేశపు రాజుచే విడాకులివ్వబడిన రాణి మార్గరెట్ 34 జేబులున్న పెద్ద గౌను ధరించేది. ప్రతి జేబులోనూ ఆమె మాజీ భర్త నామము దికలుగల పెట్టెను పెటి కూడా తీసుకొని వెళ్లేదట.

★ 1869 లో ఇంగ్లండ్‌లోని యార్‌మౌత్‌లో ఒక కుక్క వార్తాపత్రికలను చందాదారులకు చేరవేసేదిట

★ ఆస్ట్రేలియాలోగల వానపాములు వాని పొడవును 10 అడుగులనుంచి 20 అడుగుల వరకు పెంచగలవు.

-చావలి సుబ్బలక్ష్మి